# కాంగ్రెస్ హామీ నిలబెట్టుకోవాలి వెంటనే CPS రద్దు చేయాలి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి,వుదయం:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు CPS (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (OPS) ను అమలు చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే CPSను రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.CPS విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ TSCPSEU నాయకులు, ఉద్యోగులు సంగారెడ్డి చౌరస్తా నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని చింతా ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని వెంటనే CPS విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. CPS ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో TSCPSEU నాయకులు, ఉద్యోగులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన

**అక్బర్ పేట భూంపల్లి జులై 22 (వుదయం)**



నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రం చౌరస్తాలోని జాతీయ ప్రధాన రహదారి పై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండా శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలూరి కమలాకర్ లు మాట్లాడుతూ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా వెళ్లిన రాహుల్ గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. నీట్ పరీక్ష అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి,నగరం ఉపసర్పంచ్ జీడిపల్లి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, ప్రతాప్ ,పెరిక మధు,చందు, వడ్ల ప్రభాకర్, యాదగిరి, కోరంద రవీందర్ రెడ్డి, ఉత్తమ్ నరేష్, బాల్తి వెంకటేశం, కోనపురం బాలు, ప్రదీప్ రెడ్డి, ఎండి సాదిక్, నిఖిల్,ముత్యాలు, బాల్రెడ్డి, కనకయ్య , స్వామి, గడ్డం స్వామి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన 3 రోజుల ప్రాథమిక ఉపాధ్యాయుల శిక్షణ

**కోహిర్ జులై 22 (వుదయం ప్రతినిధి )**



సంగారెడ్డి జిల్లా, కోహిర్ మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ (ZPHS) బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గత మూడు రోజులుగా అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి మండల విద్యాధికారి (MEO) ట్రైనింగ్ కోర్స్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

విషయ పరిజ్ఞానం & బోధనా పద్ధతులు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పునాది విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ శిక్షణ సాగింది. ఇందులో ముఖ్యంగా తెలుగు, గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో ఆధునిక బోధనా పద్ధతులు, కృత్యాల ద్వారా బోధన (ఆక్టివిటీబేస్డ్ లెర్నింగ్ ), మరియు ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధికి సంబంధించిన పలు జనరల్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ మూడు రోజుల శిక్షణా తరగతుల లో రిసోర్స్ పర్సన్లు (ఆర్ పి ఎస్ ) రాజ్ కుమార్, ఇబ్రహీం, సింహాచలం, గోవింద్ రావు ఉపాధ్యాయులకు సులభమైన శైలిలో, ప్రత్యక్ష ఉదాహరణలతో అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో ప్రాథమిక సామర్థ్యాలను పెంపొందించడానికి అవసరమైన టీఎల్ఎం (టీ ఎల్ ఎం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ) తయారీ మరియు ఉపయోగాన్ని వివరించారు.ముగింపు కార్యక్రమంలో ఎం ఈ ఓ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ — "మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతీ ఉపాధ్యాయుడికి వృత్యంతర శిక్షణ అత్యంత తప్పనిసరి. సమాజంలోని నూతన మార్పులను, విద్యారంగంలో వస్తున్న ఆధునిక పోకడలను నిరంతరం పరిశీలిస్తూ ఉపాధ్యాయులు స్వయం శిక్షణ ద్వారా నూతన విషయాలను నేర్చుకోవాలి. ఉపాధ్యాయులు తమ వృత్తిపరమైన అభివృద్ధిని సాధిస్తూ, పాఠశాలల్లోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.మండల వ్యాప్తంగా హాజరైన ప్రాథమిక ఉపాధ్యాయులు ఈ శిక్షణలో క్రియాశీలకంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తరగతి గదిలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి విద్యార్థుల్లో ఆసక్తిని పెంచడానికి ఈ 3 రోజుల శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# మిరుదొడ్డిలో 2000 ఈత మొక్కల పంపిణీ

**మిరుదొడ్డి, వుదయం జూలై 22:**



మండల కేంద్రమైన మిరుదొడ్డిలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో భారీగా ఈత మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై, మిరుదొడ్డి గ్రామ సర్పంచ్ మహేశ్వరి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం సర్పంచ్ మహేశ్వరి, ఎక్సైజ్ ఎస్సై, గౌడ సంఘం అధ్యక్షులు పరశురాములు మాట్లాడుతూ, గ్రామంలోని పెద్ద చెరువు వద్ద సుమారు 1000 ఈత మొక్కలను నాటినట్లు తెలిపారు. మరోచోట కూడా 1000 ఈత చెట్లను నాటడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గౌడ కుల వృత్తి అభివృద్ధికి ఈత చెట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నేరెళ్ల వెంకట్ గౌడ్, అంజాగౌడ్, చాట్లపల్లి పరశురాములు, సల్లూరు మల్లేశం, నారాయణ, బాలమల్లు, మహేష్, రాజా గౌడ్ తో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా కొగిల అజయ్ నియామకం

**హనుమకొండ, జూలై 22 (వుదయం ప్రతినిధి) :**

ఇంటెలెక్చువల్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కొగిల అజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సీనపల్లి కృష్ణ ప్రకటన విడుదల చేశారు. కొగిల అజయ్ నాయకత్వంలో జిల్లాలో ఐఎస్ఎఫ్ మరింత బలోపేతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు కొగిల అజయ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతానని, విద్యార్థుల్లో సామాజిక చైతన్యం, పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొని అజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# అంబులెన్స్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్

**దుబ్బాక, జూలై 22 వుదయం:**

దుబ్బాక మండల కేంద్రంలోని 108, 102, 1962 అంబులెన్స్ సేవలను సిద్దిపేట జిల్లా మేనేజర్ మెరుగు నరేష్‌యాదవ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లలో ఉన్న రికార్డ్స్, మెడికల్ ఎక్విప్మెంట్స్, స్టాక్ ను పరిశీలించి వాటి వర్కింగ్ కండిషన్ ను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు తగిన మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, కేసు రాగానే 30 సెకన్ల లోపు అంబులెన్స్ ను స్టార్ట్ చేసి బయలుదేరి రోగికి ప్రథమ చికిత్స అందించి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. అత్యాధునిక టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉత్తమమైన సేవలు అందించాలని తెలిపారు. డ్యూటీలో ఏమైనా లోటుపాట్లు కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్స్ ఎల్లప్ప, నవీన్, నాగరాజు, పైలెట్స్ రాజిరెడ్డి, ఎల్లం, ప్రవీణ్ పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో శ్రీ సాయికి ప్రత్యేక పూజలు

**వుదయం న్యూస్ శివ్వంపేట జులై 22....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలో ని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఫౌండర్ చైర్మన్ పుణ్య దంపతులు పెద్దగొని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ నిర్మించిన శ్రీ గురు పీఠంలో కొలువుదీరిన షిరిడి సాయిబాబాకు నేడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచి గుణం మంచి ప్రవర్తన దానధర్మం మనం చేసుకున్న పుణ్యం మనల్ని ఇష్టపడే వారి హృదయాల్లో స్థానం సంపాదించుకోవడం చాలా అరుదైన వ్యక్తుల్లో ఉంటుందని ఇంత గొప్ప మనసున్న దంపతులు రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులే. ఈ ప్రాంత వాసులు చాలా పుణ్యాత్ములని త్రేతా యుగం వాటి దేవతామూర్తులను ఈ కలియుగంలో మనతో మాట్లాడుతున్నట్టుగా ఉన్న దేవతామూర్తుల విగ్రహాలు చూస్తుంటే మనసు పులకరిస్తుందని . ఈ ఆలయంలో బ్రహ్మయుగము నాటి నాటిన పంచవటి ఒక ప్రత్యేకత అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే టీజేఎంయూ ప్రధాన లక్ష్యం

**ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: టీజేఎంయూ**

**సంగారెడ్డి, జూలై 22:వు దయం:**

ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసి, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడమే తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) ప్రధాన లక్ష్యమని యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం మెదక్ రీజియన్ పరిధిలోని ఆర్టీసీ కార్మికులతో టీజేఎంయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మెదక్ రీజియన్‌లోని వివిధ డిపోల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డిపో టీజేఎంయూ గౌరవ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్‌ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ.. గతంలో ఈయూ, టీఎంయూ సంఘాలు అధికారంలో ఉన్నప్పటికీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆశించిన స్థాయిలో కృషి చేయలేదని విమర్శించారు. గత 55 రోజుల సమ్మె సమయంలో కార్మికుల సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు ఎన్నికల సమయంలో మాత్రమే కార్మికుల వద్దకు వస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నదే టీజేఎంయూ ఆవిర్భావం వెనుక ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీనం ప్రక్రియ ముందుకు సాగాల్సిన సమయంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిణామాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రాబోయే ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో టీజేఎంయూను గెలిపిస్తే ప్రభుత్వ విలీనం కోసం మరింత బలంగా పోరాడతామని ఆయన పిలుపునిచ్చారు.టీజేఎంయూ గౌరవ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ సంగారెడ్డి ఆర్టీసీలో టీజేఎంయూకు ఘన విజయం సాధించడమే తన ప్రధాన ధ్యేయమన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంగారెడ్డిలో టీజేఎంయూను విజయపథంలో నడిపిస్తానని అన్నారు.

మెదక్ ప్రాంతం నుంచి ప్రారంభమైన అనేక ఉద్యమాలు విజయవంతమయ్యాయని, తెలంగాణ ఉద్యమం కూడా ఈ ప్రాంతం నుంచి మరింత బలపడిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో జరగనున్న ఆర్టీసీ ఉద్యోగుల ఎన్నికల్లో టీజేఎంయూ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు డీవీకే రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వద్దెమాన్ స్వాములయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ శీనయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోలి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీవన్ కొండాపురం, రాష్ట్ర సలహాదారు రాంచంద్రయ్య, సిటీ రీజినల్ కార్యదర్శి బుల్లెట్ పాండు, మెదక్ రీజియన్ కార్యదర్శి అంజయ్య గౌడ్, సంగారెడ్డి డిపో అధ్యక్షుడు మహిందర్, కార్యదర్శి విక్రమ్, నాయకులు విఠల్ గౌడ్, మధుకర్, సయ్యద్, ఎం.డి. అశోక్, శ్రావణ్, ప్రభాకర్, మోహిన్, ప్రవీణ్ కుమార్, ఐ.ఎస్. రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, అంజలి, కార్యదర్శి విజయ, స్వరూప, గ్యారేజ్ సెక్రటరీ కాళిదాస్ ప్రభు, రవి తదితరులు పాల్గొన్నారు. వివిధ డిపోల నుంచి టీజేఎంయూ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు హాజరయ్యారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నేతలు

**వుదయం, దుబ్బాక**



కాంగ్రెస్ పార్టీ దేశంలో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ ఆరోపించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం దుబ్బాకలో మున్సిపల్ అధ్యక్షుడు గొల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంబటి బాలేష్‌గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సభలో చర్చల్లో పాల్గొనకుండా నిరసనలకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని అన్నారు. పేపర్ లీకేజీ వంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాత విచారణకు కట్టుబడి ఉందని, అయితే నిరసనలు శాంతియుతంగా, చట్టబద్ధంగా జరగాలని పేర్కొన్నారు. హింస, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం లేదా భద్రతా సిబ్బందిపై దాడులను ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కిష్టంగారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విభేదాలను వ్యక్తం చేయడానికి రాజ్యాంగబద్ధమైన మార్గాలు ఉన్నాయని, దేశ ఐక్యతకు భంగం కలిగించే చర్యలను సమర్థించకూడదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గంభీర్‌పూర్ కనకరాజు, జిల్లా నాయకులు సుంకోజు ప్రవీణ్, అంబటి శివప్రసాద్, గాజుల భాస్కర్, పోగుల భూపాల్, గవ్వల రమేష్, రమేష్ రెడ్డి, రమణారెడ్డి, పెంటం కిషన్, నేహాల్ గౌడ్, రాజు, సంపంగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు లేక పోతే బతికున్న చచ్చిన వారితో సమానం





**ఓటు లేక పోతే సర్వం కోల్పోయినట్లు**

**కాంగ్రెస్ కు అండగా ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ ,మైనార్టీ ఓట్ల తొలగింపే లక్ష్యంగా భాజపా & బారాస ల కుట్ర.**

**BLA ల సమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.**

**వికారాబాద్, జూలై 22:(వుదయం జిల్లా ప్రతినిధి)**

రాష్ట్రం లో ఒకరిని అధికారం లో నుండి గద్దె దించి మరొకరిని అధికారం లోకి రాకుండా అడ్డుకున్నందుకు కాంగ్రెస్ పై కక్ష గట్టి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి గంప గుత్తగా ఓట్లేసి గెలిపించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓటర్ల ఓట్లను శాశ్వతంగా తొలగించాలనే కుట్రతో బారాస మరియు భాజపా కలిసి కొడంగల్ లో కుట్రకు తెరలేపారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆ ఇరు పార్టీల పై సంచలన ఆరోపణలు చేశారు.బుధవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రం లోని తన నివాసం లో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు మరియు BLA లతో ..పరిగి , తాండూరు, నారాయణ పేట పార్టీ అధ్యక్షులు మరియు శాసన సభ్యులతో కలసి సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపట్టిన "సర్" ప్రక్షాళన ప్రక్రియ లో కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపించిన వారి ఓట్లు శాశ్వతంగా తొలగించాలనే ప్రధాన లక్ష్యం తో భాజపా మరియు బారాస పార్టీలు కుట్ర పన్నాయని వాటిని తిప్పి కొట్టేలా మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు మరియు BLA లు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.కొడంగల్ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం తో తెలంగాణ రాష్ట్రానికే నాయకత్వం వహిస్తూ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా రాష్ట్రం లోని 119 నియోజక వర్గాల లోని,4 కోట్ల ప్రజానీకానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే ప్రణాళికల రూపకల్పనలో నిత్యం 18 గంటలు నిమగ్నమై సేవ చేస్తున్న తరుణం లో ఎదురుగా ఎదురుకునే దమ్ము లేక దొంగ దెబ్బ కొట్టి కొడంగల్ లో కాంగ్రెస్ ను అధికారం కు దూరం చేయాలని బారాస & భాజపా కుట్రలు చేస్తున్నట్టు సీఎం ఆరోపించారు. వారి కుట్రలను భగ్నం చేసి తిప్పి కొట్టేందుకు జాగరూకులై గతం లో జరిగిన ఎన్నికల్లో తాను అందు బాటులో లేకున్నా ప్రతి కార్యకర్త ఒక రేవంత్ రెడ్డి ల ఎలా పనిచేశాడో అలాగే ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు సవరణ ప్రక్రియలో ప్రతి కార్యకర్త, నాయకుడు అలాగే పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులను సీఎం సమాయత్త పరిచాడు. కొడంగల్ లో భాజాపా ఉనికి లేకున్నా గత ఎంపీ ఎన్నికల్లో భాజాపా గెలుపు కై బారాస ఆ పార్టీ తో కలిసి పని చేసిందని సీఎం ఆరోపిస్తూ గుర్తు చేశాడు. కొడంగల్ నియోజక వర్గం లోని ఎనిమిది మండలాల పరిధిలో మొత్తం 275 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,51,525 మంది ఓటర్లు ఉండగా ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రక్షాళన కార్యక్రమం లో ప్రక్షాళన పొందిన ఓటర్లు 1,96,620 అని 54,635 మంది ఓటర్లు ఇంకా ప్రక్షాళన లో పాల్గొనలేదని సీఎం తెలిపారు. ప్రక్షాళనలో పాల్గొనని ఓటరు కు ఓటరు నమోదు ప్రాధాన్యతను పార్టీ శ్రేణులు వివరించాలని సీఎం తెలిపారు.ఓటు లేక పోతే బతికున్న చచ్చిన వాడితో సమానమని, ఓటు లేక పోతే సర్వం కోల్పోయినట్లే నని ఈ సందర్భంగా ఓటర్లకు ఓటు నమోదు ప్రాధాన్యతను సీఎం తెలియ పరిచాడు.మిగిలి పోయిన ఓటర్ల నమోదు ను ఆయా మండల నాయకులు, కార్యకర్తలు మరియు BLA లు ఈ నెల 30 తేదీ లోపు విధిగా చేపట్టాలని లేనిచో బారాస మరియు భాజపా కుట్రలకు బలికాక తప్పదని శ్రేణులను హెచ్చరించారు.ఎన్నికల సంఘం చేపట్టిన "సర్"ప్రక్రియ కార్యక్రమం లో నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో బొంరాస్ పేట మండల నాయకులు సమర్థవంతంగా పని చేశారని సిఎం కితాబు నిచ్చారు. సమీక్షా సమావేశానికి ముందుగా సీఎం స్వయంగా తన ఓటరు సవరణ ఫారం నింపి BLO కు అందజేశారు.ఈ సమీక్షా సమావేశం లో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ & మాజీ శాసన సభ్యులు గురునాథ్ రెడ్డి,తాండూరు,పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వికారాబాద్,నారాయణ పేట జిల్లాల అధ్యక్షులు ధారాసింగ్, శివకుమార్ రెడ్డి, ముద్దప్ప, జగ్గప్ప,AICC సభ్యులు యూసుఫ్, వార్ల విజయ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు గండీడ్ నర్సింలు గౌడ్, నందారం ప్రశాంత్, విక్రమ్ రెడ్డి, రఘు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# గడప తట్టిన 'యూనియన్' సేవలు!

- **వ్యాపారుల చెంతకే డిజిటల్ విప్లవం**
- **షాప్ టు షాప్'తో గద్వాలలో యూనియన్ బ్యాంక్ సరికొత్త వ్యూహం**

**గద్వాల జులై 22 (వుదయం బ్యూరో)**

ఖాతాదారులు బ్యాంకు దాకా రావడం కాదు... బ్యాంకే ఖాతాదారుల గడప తొక్కేలా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సరికొత్త అధ్యాయానికి తెరతీసింది. కస్టమర్ సర్వీస్ ఎక్సలెన్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో 'షాప్ టు షాప్' పేరుతో వినూత్న ప్రచారాన్ని హోరెత్తించింది. గాంధీ చౌక్ బ్రాంచ్ మేనేజర్ రాముడు ఆధ్వర్యంలో బ్యాంకు బృందాలు వాణిజ్య సంస్థలు, గృహాలను సందర్శించి నేరుగా సేవలను వివరించాయి. వ్యాపార ప్రగతికి ఊతం: ఎం ఎస్ఎంఈ వ్యవసాయ, గృహ రుణాల మంజూరులో మార్గదర్శకాలు. పారదర్శక బ్యాంకింగ్: డిజిటల్ లావాదేవీల రక్షణ, బీమా ప్రాధాన్యతపై అవగాహన.కార్యక్ర మంలో ఎల్‌డీఎం శ్రీనివాసరావు, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలి




**నారాయణపేట, జూలై 22 (వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలం లోని కొత్త పారేవుల పాఠశాలలో ఎస్ జీ టి ఉపాధ్యాయుడు శ్రీధర్ చిన్నారి విద్యార్థులతో ప్లే కార్డులు పట్టించి దేశ ప్రధాని నరేంద్రమోడీ కి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం విడ్డూరమని బిజెపి నాయకులు పేర్కొన్నారు.విద్యార్థులతో ప్రధానికి వ్యతిరేకంగా స్కూల్లో ఆందోళన చేసిన ఉపాధ్యాయునిపై చర్య తీసుకోవాలని డి ఈ ఓ కు ఫిర్యాదు చేశారు.ఉపాధ్యాయుడు శ్రీధర్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి ఇతర నాయకులు హెచ్చరించారు.



# బాలికా లోకానికి 'ఆరోగ్య' రక్షణ!

**గర్భాశయ క్యాన్సర్‌కు చెక్.. ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్**

**14-15 ఏళ్ల ప్రాయంలో టీకా వేయిస్తే జీవితాంతం ధీమా**

**'మిషన్ ఇంద్రధనుస్సు'తో ప్రాణాంతక వ్యాధులకు తిరోగమనం: డాక్టర్ అస్గర్ అలీ**

**గద్వాల జూలై 22 (వుదయం బ్యూరో)**

మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌ను ఆదిలోనే తుంచేసేందుకు వైద్యారోగ్య శాఖ సమరశంఖం పూరించింది. సమర్థవం తమైన వ్యాక్సినేషన్‌తో ఈ మహమ్మారిని వేళ్లతో సహా పెకిలించవచ్చని వైద్యాధి కారులు స్పష్టం చేస్తున్నారు. ప్రతి అర్హులైన బాలికకు హెచ్‌పీవీ టీకా వేయించి, వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ అస్గర్ అలీ పిలుపు నిచ్చారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డి ఎంహెచ్ ఓ డాక్టర్ సంధ్యకిరణ్మయి ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల పట్టణంలోని రాంనగర్ యూపీహెచ్‌సీ, ఎంసీహెచ్ సెంటర్లతో పాటు దావుదర్‌పల్లి ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ విద్యాలయంలో కొనసాగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ఉచితంగా రక్షణ కవచం**

"జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీలలో 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్ల లోపున్న బాలికలకు హెచ్‌పీవీ టీకాను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నాం. వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు వద్దు, ఇది నూటికి నూరు శాతం సురక్షితం. గ్రామీణ ప్రాంతాల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పించాలి.

— డా. అస్గర్ అలీ, జిల్లా ఉప వైద్యాధికారి

ఇంద్రధనుస్సుతో పసికందులకు పూర్ణాకృతి రక్షణ: ఈ నెల 20 నుంచి 27 వరకు సాగుతున్న ప్రత్యేక 'మిషన్ ఇంద్రధనుస్సు'ను విజయవంతం చేయాలని డాక్టర్ అస్గర్ అలీ కోరారు. టీకాలు వేయించుకోని 5 ఏళ్ల లోపు చిన్నారులు, గర్భిణులను గుర్తించి 100% వ్యాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు. వలస కూలీలు, సంచార జాతుల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు

# కాంగ్రెస్ ధర్నాలో అపశృతి ఒకరికి గాయాలు

*** రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ మిరుదొడ్డిలో కాంగ్రెస్ రాస్తారోకో**

*** మోదీ దిష్టిబొమ్మ దహనం**

*** కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

*** కాంగ్రెస్ నాయకులు కనుక రెడ్డికి స్వల్ప గాయాలు**

**మిరుదొడ్డి, జూలై 22 వుదయం :**

విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీ అరాచక పాలన కొనసాగుతోందని విమర్శించారు.సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించారు.ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీని ఖండిస్తూ ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి తీవ్రంగా గాయపరిచారని, పోలీసులు దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కనుక రెడ్డి చేతిపై పెట్రోల్ పడి మంటలు అంటుకున్నాయి. స్వల్ప గాయాలతో ఆయన స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్, మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, భూమా గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ సమస్యల సాధనకై ఆగస్టు 1న తపస్ మహాధర్నా

**నారాయణపేట, జూలై 22 (వుదయం ప్రతినిధి):**

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధన కోసం ఆగస్టు 1న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహాధర్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నరసింహ తెలిపారు. జాజాపూర్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కేంద్రం వద్ద జరిగిన మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సమస్యల సాధన కోసం అనేకసార్లు విన్నవించిన ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే దశల వారి ఉద్యమ కార్యాచరణకు పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పిఆర్సి వెంటనే ప్రకటించాలని,ఆరు డీఏలు విడుదల చేయాలని సిపిఎస్ విధానం రద్దు పరిచి పాత పెన్షన్ అమలు చేయాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ తో ఈ మహాధర్న చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు నగేష్ ధన్వాడ మండల అధ్యక్షులు సురేష్ బాబు మక్తల్ మండల అధ్యక్షులు నర్సింలు , దామరగిద్ద మండల ప్రధాన కార్యదర్శి కరుణాకర్ తపస్ జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.



# సిబిఎం నిల్వల అభివృద్ధి, ఉచిత బియ్యం కేటాయింపులపై కేంద్రంతో ఎంపీ కావ్య చర్చ

హనుమకొండ, జూలై 22 (వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణలోని బొగ్గు గని ప్రాంతాల్లో కోల్ బెడ్ మీథేన్ (సిబిఎం) నిల్వల వెలికితీతను వేగవంతం చేయడంతో పాటు వరంగల్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం (చీఖీూా) సమర్థవంతంగా అమలు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ రెండు కీలక అంశాలను ఆమె లేవనెత్తారు.



ఉపాధి, రక్షణ కోసం సిబిఎం నిల్వల వెలికితీత,

లోక్‌సభలో రూల్--377 కింద ప్రత్యేక అంశాన్ని ప్రస్తావిస్తూ... సింగరేణి బొగ్గు క్షేత్రాలు, ములుగు--భూపాలపల్లి ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న సిబిఎం నిల్వల అన్వేషణ, అభివృద్ధిపై సమగ్ర శాస్త్రీయ అధ్యయనం చేపట్టాలని ఎంపీ డిమాండ్ చేశారు. సిబిఎం నిల్వలను వెలికితీయడం ద్వారా గనుల్లో ప్రమాదాల తీవ్రత తగ్గుతుందని, విద్యుత్, పారిశ్రామిక అవసరాలకు శుద్ధమైన ఇంధనం లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. తగిన విధానపరమైన మద్దతు, పెట్టుబడులతో సీబీఎం బ్లాకుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

?వరంగల్‌లో 4.51 లక్షల మందికి ఆహార భద్రత:

మరొక అంశంలో, వరంగల్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార-ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి శ్రీమతి నిముబెన్ జయంతీభాయ్ బంభానియా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రస్తుతం జిల్లాలో 4,51,376 మంది లబ్ధిదారులు ఈ చట్టం కింద లబ్ధి పొందుతున్నారని మంత్రి వెల్లడించారు. అంత్యోదయ అన్న యోజన (ూాయ్) కింద కుటుంబానికి 35 కిలోలు, ప్రాధాన్య కుటుంబాల (ూఎఎ) కింద వ్యక్తికి 5 కిలోల చొప్పున ఉచిత ఆహార ధాన్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చూడాలని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగితే ధాన్యపు కేటాయింపులను పెంచాలని ఎంపీ కేంద్రాన్ని కోరారు.

# ఐనవోలు గ్రామంలో బెల్ట్ షాపుల నిరోధక కమిటీ అధ్యక్షురాలుగా తాటికాయల పూల నునియామకం

## ఐనవోలు గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ ఉ పాలకవర్గం



ఐనవోలు, జులై 22 ( వుదయం ప్రతినిధి ):హన్మకొండ జిల్లా ఐనవోలు గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధ కమిటీని గ్రామ సర్పంచ్ గడ్డం రఘు వంశీ గౌడ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గంతో కలిసి మహిళ సంఘాలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా నూతన కమిటీని గ్రామ సర్పంచ్ , పాలకవర్గం కలిసి సన్మానం చేయడం జరిగింది బెల్ట్ షాప్ నిరోధక కమిటీ అధ్యక్షురాలుగా తాటికాయల పూల గారు, ఉపాధ్యక్షురా లుగా బండ సమ్మక్క గారు, కార్యదర్శిగా నాతి రజిత , సహాయ కార్యదర్శిగా బరిగెల భాగ్య, కోశాధికారిగా కొత్తూరు సోమలక్ష్మి, ముఖ్య సలహాదారులుగా కొత్తూరు జయ, బరిగల శాంత,బరిగాల పద్మ, గద్దల కళ,ఎనగందుల రెజినా మరియు కార్యవర్గం ఎన్నుకోబడడం జరిగింది. ఐనవోలు గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల నిరోధక కమిటీ సమావేశంలో గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామ ప్రజలు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బెల్ట్ షాపుల వల్ల యువత మద్యానికి బానిసలై కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని మద్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారి గురించి సమాచారం అందిస్తే, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బరిగల భాస్కర్ , వార్డు సభ్యులు , గ్రామ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన స్వేరోస్

**పాఠశాల స్థాయి నుండే భవిష్యత్తు లో చదివే కోర్సులపై అవగాహన ఏర్పరచుకోవాలి**

**హైజర్ బెర్హంపుర్ యూనివర్సిటీలో బీఎస్ఎంఎస్ విద్యార్థి ధరావత్**





పర్వతగిరి, జులై 22 ( వుదయం ప్రతినిధి ):పర్వతగిరి స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 34 మంది ఆర్ఫన్ సెమీ ఆర్ఫన్ విద్యార్థినిలకు నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి కస్తూరిబా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి , పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె. నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు స్వేరోస్ నెట్వర్క్ మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ఒడిస్సా రాష్ట్రంలోని హైజర్ బెర్హంపుర్ యూనివర్సిటీలో బీఎస్ఎంఎస్ లో చదువుతున్న ధరావత్ సౌమ్య స్వేరో విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే భవిష్యత్తు లో చదివే కోర్సులపై అవగాహన ఏర్పరచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ స్వేరో అధికార ప్రతినిధి గారె జయరాజ్ స్వేరో లు మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను పాఠశాల స్థాయి నుండి ఏర్పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు పాఠశాల సీ ఆర్ టి లు గూగులోత్ పద్మ , బత్తుల పద్మ , శోభారాణి , ఏ. రాణి , జీ.సునీత వై వి భారతి , దివ్య కేజీబీవి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ని ఆగస్టు చేయడం ఆ నైతికం

## చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట. జులై. 22( వుదయం న్యూస్ ప్రతినిధి) చెన్నారావుపేట మండలంరాహుల్ గాంధీ అరెస్ట్ అనైతికమని చెన్నారావుపేట పిఏసీఎస్ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ అన్నారు. నీట్ పేపర్ లీకేజీతో దేశ వ్యాప్తంగా విద్యార్థులు నష్ట పోయారని విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో నెట్టిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల పైన లాఠీ ఛార్జ్ చేసిన నేపథ్యంలో పార్లమెంట్లో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ నష్ట పోయిన విద్యార్థులకు మద్దతు తెలపడానికి వచ్చిన నాయకుడుని అరెస్ట్ చేసి రాక్షస ఆనందం పొందుతున్న ప్రధాని మోడీ నైతిక బాధ్యత వహించి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని చెన్నారావుపేట మండల పీఏసీఎస్ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ డిమాండ్ చేసారు..



# బేటీ బచావో.. బేటీ పడావోపై విద్యార్థులకు అవగాహన

**- జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సదస్సు**

రాయపర్తి జూలై 22 (వుదయం ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'బేటీ బచావో--బేటీ పడావో' కార్యక్రమంపై మైలారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు మహిళా సాధికారత స్పెషలిస్ట్ రమాదేవి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బాలికలను సంరక్షించడం, వారికి నాణ్యమైన విద్యను అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, లింగ వివక్ష, బాలికలపై జరిగే వేధింపులను అరికట్టడంలో సమాజం భాగస్వామ్యం కావాలని సూచించారు. బాలికలు విద్య, క్రీడలు, ఉపాధి వంటి అన్ని రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం బాలికల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, బాలికల విద్య, భద్రత, సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయులు జ్యోతి అనిత అంగన్వాడి టీచర్స్ యమునా ప్రమీల రాజేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

# ముసలిని బావి నుండి తీసిన ఫారెస్ట్ అధికారులు



చెన్నారావుపేట జూలై 22. ( వుదయం న్యూస్ ప్రతినిధి)చెన్నారావుపేట మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని ముగ్ధంపురం చెరువు ఆనుకొని ఉన్న బావిలో రెండు రోజుల క్రితం వ్యవసాయ బావిలో పడిన ముసలిని ఈరోజు గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ మరియు గ్రామస్తుల సమక్షంలో బావిలో నుండి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ బీట్ ఆఫీసర్ నవీన్ ఆధ్వర్యంలో వరంగల్ రెస్క్యూ టీం స్వామి శంకర్ కొమురయ్య క్రిష్ణ అసిస్టెంట్ సాంబరాజు బేస్ క్యాంప్ సిబ్బంది చందూలాల్ రవి శివ మహేష్ తదితరులు పాల్గొని ముసలి వెలికి తీశారు వెలికి తీసిన మొసలిని వరంగల్ జూ పార్కుకు తరలిస్తామని చెన్నారావుపేట ఫారెస్ట్ డిపార్ట్మెంట్ బీట్ ఆఫీసర్ నవీన్ తెలిపారు. బయటికి తీసిన మొసలీని యువకులు మహిళలు చిన్న పిల్లలు వీక్షించారు

# ప్రేమ పేరుతో మోసం.. మొఖం చాటేస్తున్న మండల కాంగ్రెస్ యువజన నాయకుడు...

**-పర్వతగిరి పోలీసులను ఆశ్రయించిన యువతి..**

**-ఎళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఆరోపణ..**

**-న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదు...**



పర్వతగిరి, జూలై 22 ( వుదయం ప్రతినిధి ):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన ఓ యువతి, వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశారని ఆరోపిస్తూ పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు సమర్పించిన ఫిర్యాదు ప్రకారం, తమ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో సన్నిహితంగా ఉంటూ వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరకంగా వాడుకొని పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చాడని పేర్కొంది. ఆ నమ్మకంతో తమ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడిందని, అనంతరం మండల కాంగ్రెస్ యువజన యువకుడు మాట మార్చి వివాహానికి నిరాకరించడంతో పాటు స్థానిక నేతలు వారి పేర్లు చెబుతూ అవమానకరంగా మాట్లాడి, బెదిరింపులకు కూడా పాల్పడ్డాడని ఆరోపించింది. ఈ విషయమై గ్రామ పెద్దల సమక్షంలో రాజీ ప్రయత్నాలు జరిగినప్పటికీ ఫలితం లేకపోయిందని,తనను అవమానించిన మరికొందరిపైనా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిసింది. ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేసి,వివాహానికి నిరాకరించడం వల్ల తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని పేర్కొన్న బాధితురాలు,సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు నిర్వహించి తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది.

# గ్రామాల్లో నీటి సంపదను పెంపొందించుకోవాలి

**పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్**

పర్వతగిరి జూలై 22 ( వుదయం ప్రతినిధి ) వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ నీటి సంపదను పెంపొందించుకొనుటకు ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవచ్చని పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. బుధవారం మండలంలోని కొంకపాక గ్రామంలో గణపతి గ్రామైక్య సంఘం నెలసరి సమావేశానికి ఎంపీడీవో శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు, పంట గుంటలను నిర్మించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో ఊరకుంట నిర్మించుకొనుటకు అనువైన ప్రదేశాన్ని గుర్తించి ప్రతిపాదనను పంపాలని స్థానిక సర్పంచ్ రాయబారపు రమాదేవి పంచాయతీ కార్యదర్శి కళ్లెపు సదానందం లకు సూచించారు.

సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ... మహిళలు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామైక్య సంఘం ద్వారా అందిస్తున్న వివిధ రకాల సేవలను వినియోగించుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రమాదేవి సెర్ప్ డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, కార్యదర్శి సదానందం వివో అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఫరీదా బేగం, బొమ్మెర జ్యోతి, సిఆర్పి పంతంగి రజిత ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్ వివో ఏ సంధ్య మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల అదుపునకు శాఖల సమన్వయం ముఖ్యం

## డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య



?పరకాల టౌన్, జులై 22 (వుదయం ప్రతినిధి) : వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల నియంత్రణకు క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది, పంచాయతీ, మున్సిపల్, రెవెన్యూ విభాగాల సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ ఎ. అప్పయ్య సూచించారు. బుధవారం రోజున ఆయన కోఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ (డిసిహెచ్ఎస్) డాక్టర్ వంశీకృష్ణతో కలిసి పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (జఎజ) సందర్శించారు.?ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.? ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫీవర్ వార్డును సందర్శించి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు.? గ్రామాల్లో నిర్వహించే జ్వర సర్వేలో బాధితులను గుర్తించి, అవసరాన్ని బట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (ూఎజ), మెరుగైన వైద్యం కోసం జఎజకి రెఫర్ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.

?నిర్మాణ పనుల పరిశీలన: పరకాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖూఎజ) నూతన భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?టీకా కార్యక్రమాలు,ూాా యూనిట్‌లో జరుగుతున్న 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్' వ్యాక్సినేషన్ ప్రక్రియను, వ్యాక్సిన్ల నిల్వ విధానాన్ని (ఋఎ-ఏఱఅవ హ్శీశ్ఱఃస్త్రవ) తనిఖీ చేశారు.

?బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో పాటు, రక్త నిల్వల అందుబాటుపై ఆసుపత్రి వైద్యులతో సమీక్షించి, బ్లడ్ బ్యాంక్ నిర్వహణపై తగిన సలహాలు అందించారు.?ఈ కార్యక్రమంలో పరకాల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ కుమార్, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పోషకాహారంపై అవగాహన సదస్సు!



హనుమకొండ టౌన్, జూలై 22 (వుదయం ప్రతినిధి) : కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ , సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో "పోషకాహారం -- ఆరోగ్యకర జీవనానికి పునాది" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సమతుల్య పోషకాహారం ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మూలాధారమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని ఆమె తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం వివేన్ ఫిట్‌నెస్ సెంటర్‌కు చెందిన వినాయక్, మాధవి మాట్లాడుతూ, నేటి జీవనశైలిలో పోషకాహారం ప్రాధాన్యం, సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరం, శరీరానికి అవసరమైన పోషక పదార్థాలు, క్రమబద్ధమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి విద్యార్థులకు వివరించారు. శీతల పానీయాలు, అతిగా శుద్ధి చేసిన ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి, పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోమారం లో మెగా ఉచిత వైద్య శిబిరం

## సుమారు 124 మందికి వైద్య పరీక్షలు ప్రజ్వల సంస్థ వారికి అభినందనలు





పర్వతగిరి, జులై 22 ( వుదయం ప్రతినిధి ):పర్వతగిరి మండలం సోమారం గ్రామంలో మెడికవర్, శరత్ హాస్పిటల్స్ ల ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు ఈసీజీ బీపీ షుగర్ పరీక్షలు మరియు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం ప్రజ్వల్ ( ఎఫ్ పి సీ ఎల్ )సంస్థ పర్వతగిరి నిర్వహణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ప్రజల సంస్థ మేనేజర్ గటిక మృదుల , గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ , గ్రామపంచాయతీ కార్యదర్శి మమత , వార్డు సభ్యులు సర్దార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని బిసిఐ కాటన్ ప్రాజెక్టులో భాగంగా రైతులు యువకులు మహిళలు ఆరోగ్యంగా ఉండాలని శరత్ హస్పటల్, మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం ఉపయోగకరంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 124 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినందుకు గాను ప్రజ్వల సంస్థ వారిని అభినందించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ప్రజల సంస్థ ప్రతినిధులు కందికట్ల స్కైలాబ్ బాబు మరియు సీనియర్ సామాజిక కార్యకర్త గడ్డం యాకయ్య సుజాత కోమల మమత గ్రామ పెద్దలు, రైతులు యువకులు మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం

*వరంగల్ ఎన్ఐటీ వద్ద పుష్ప గుచ్చాలను అందించిన ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, పోలీస్ కమిషన్ ఎన్. శ్వేత, కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, తదితరులు*





కాజిపేట్ జూలై 22 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ పర్యటన నిమిత్తం వరంగల్ ఎన్ఐటి గెస్ట్ హౌస్ వద్దకు చేరుకోగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖలకు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, తదితరులు పుష్ప గుచ్ఛాలు, పూలమొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. ఎన్ఐటీ గెస్ట్ హౌజ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కొద్దిసేపు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జిల్లా అదనపు కలెక్టర్ రవి, డీఆర్వో శ్రీనివాస్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడదాం..



యదాద్రి భువనగిరి--

సామ్రాజ్యవాదంతో దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్, భువనగిరిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన " అమెరికా సామ్రాజ్యవాదం సవాళ్లు " అనే అంశంపై నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలతో యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. యుద్ధం వల్ల అన్ని దేశాలపై ధరల ప్రభావం పడుతుందని చమురు ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలపై భారాలు పడతాయన్నారు. సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలపై అధికారం చలాయించడం కోసం యుద్ధాలను ప్రేరేపిస్తూ ఇరాన్ ఇజ్రాయిల్ లాంటి దేశాలపై ప్రత్యక్ష దాడికి దిగుతూ దేశాల సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని కుట్ర అమెరికా చేస్తుందని విమర్శించారు. అమెరికా చేస్తున్న యుద్ధంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదం పెత్తనం దేశం మీద మరింత పెరుగుతుందని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదాని, అంబానీ లాంటి సంస్థలకు రాయితీలను కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తూ నిరుద్యోగాన్ని పెంచుతూ, రైతాంగాన్ని దివాలా తీపిస్తూ తమ పరిపాలన సాగిస్తున్నాడని తెలిపారు. అమెరికా భారతదేశం మీద అనేక విధాలుగా సుంకాల పేరుతో పన్నులు పెంచుతున్న కనీసం నోరు మెదపకుండా మోడీ ఉన్నారని, రష్యా నుండి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం ఎలాంటి ఖండన ఇవ్వకపోవడం విడ్డూరమని వారు తెలిపారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి, నిరుద్యోగం పెరిగింది, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధానాలను తీసుకొచ్చి వ్యవసాయ కూలీల పొట్టగొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దీనికి తోడుగా గ్రామాలలో 125 రోజులు పని కల్పిస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేసుకుంటుందని వారు అన్నారు. రానున్న కాలంలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని, అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి పేదవాడికి విద్యుత్ భారాన్ని మరింత పెంచే విధంగా మోడీ ప్రభుత్వ విధానం ఉందని, పేద మధ్యతరగతి ప్రజలకు ఇవ్వని రాయితీలు పెట్టుబడుదారులకు కాంట్రాక్టర్లకు ఇస్తున్నాడని వారు అన్నారు. గతంలో నల్ల చట్టాలను తీసుకురావడం రైతుల పోరాటంతో రైతాంగానికి మద్దతు ధరను ఇస్తామని చెప్పి నూతనంగా విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాడని దీని ద్వారా వ్యవసాయ రంగం దివాళ తీసే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. కార్మికుల పొట్టకొట్టే లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గంపై మరింత పని ఒత్తిడిని పెంచాలని బిజెపి చూస్తుందని వారన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు చేసి అధికారంలోకి రావడం జరిగిందని ఇదే పనిని ఇతర రాష్ట్రాలలో చేయాలనే ప్రయత్నం బిజెపి చేస్తుందని సిబిఐ, ఈడిని తన గుప్పెట్లో ఉంచుకొని రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని తప్పుడు ఆర్థిక విధానాలు అనుసరిస్తూ మతోన్మాదాన్ని పెంచడం లాంటి పనులు బిజెపి చేస్తుందని అన్నారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, మల్లారెడ్డి, చిన్నయ్య, బట్టు రామచంద్రయ్య, శ్రీనివాసచారి పాల్గొని మాట్లాడగా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్ మండల కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య, పోతరాజు జహంగీర్, రేఖల శ్రీశైలం, బండారు శ్రవణ్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, లావుడియ రాజు, బుర్రు అనీల్, గంధమల్ల మాతయ్య, అన్నంపట్ల కృష్ణ, ఏదునూరి మల్లేష్, కొండమడుగు నాగమణి, కొత్త లలితా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించడంలో రాజీ లేదు..




**-బీఆర్ఎస్ దుష్ప్రచారాలను నమ్మొద్దు యంఎల్ఏ**

చర్ల, జూలై 22:(వుదయం ప్రతినిధి)

రైతులకు సాగునీరు అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొందరు బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం అసత్య ప్రచారాలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇలాంటి దుష్ప్రచారాలను వెంటనే మానుకోవాలని, రైతులు వాస్తవాలను గుర్తించి పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాలిపేరు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని రైతులు పొదుపుగా వినియోగించుకుని పంటలను విజయవంతంగా సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సూచించారు.

# సర్పంచ్ కక్ష సాధింపు: చెక్కుల వివాదం



యదాద్రి భువనగిరి

ఈరోజు న సిఐటియు ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామ కారోబార్ ను విధిలోకి తీసుకోవాలని భువనగిరి మండలం నందనం గ్రామంలో సిబ్బంది జీతాల చెక్కుపై సంతకాలు పెట్టని ఉప సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి డిపిఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పైళ్ళ గణపతి రెడ్డి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులుగా కరోబార్లుగా వాటర్ మెన్ గా అనేక రకాల సిబ్బంది గా ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది నీ నేడు నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచ్లు రాజకీయ కక్షలు దృష్టిలో ఉంచుకొని ఎలాంటి కారణము లేకుండా విధులకు రానివ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఇప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బంది అనేక పోరాటాలు ఆందోళన చేసి మల్టీపర్పస్ విధానం తొలగించే విధంగా అనేక జీవోలను సాధించుకోవడం జరిగింది ఈ జీవోలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వం గ్రామ పాలకవర్గాలకు కూడా ఇవ్వడం జరిగింది అయినా కొంతమంది సర్పంచులు ఉప సర్పంచ్లు రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని తుర్కపల్లి మండలం రుస్తాపురం, గ్రామంలో కారోబార్ భార్య గత ఎన్నికల్లో వార్డు మెంబర్ గా పోటీ చేసినందుకు కక్షపూరితంగా సర్పంచి అప్పటినుండి ఇప్పటివరకు తొలగించడానికి ప్రయత్నం చేస్తూ విధులకు రానివ్వకుండా చూస్తున్నాడని ఇది సరైన విధానం కాదని దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా భువనగిరి మండలం నందన గ్రామంలో గత ఆరు మాసాల నుండి ఉపసర్పంచి గారు సిబ్బంది వేతనాల పైన సంతకాలు పెట్టకుండా ఇబ్బందులు పెడుతు సిబ్బందిని తొలిగిస్తానని బెదిరిస్తున్నాడని ఇలాంటి చర్యలపైన వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిపిఓ ఎంపిఓ గారు కూడా చర్యలు తీసుకొని కార్మికులకు తగు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ కార్మికులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జాంగిర్ తుర్కపల్లి యూనియన్ మండల అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ నాయకులు రమేష్ శ్రీనివాస్ కృష్ణ లక్ష్మి నర్సయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించిన మండల కాంగ్రెస్ పార్టీ



అనంతగిరి జూలై 22 వుదయం

నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి * పిలుపు మేరకు అనంతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో *రాహుల్ గాంధీ ని ఢిల్లీలో పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు చేతబూని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం బలప్రయోగంతో ప్రజాస్వామ్య గొంతును అణిచివేయాలని చూస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ప్రజల తరపున పోరాడుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.దేశవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతను తీవ్ర ఆందోళనకు గురిచేసిన నీట్ పేపర్ లీకేజీ అంశంపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల గొంతును అణచివేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ముసుకు శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# రాహుల్ అరెస్ట్ అత్యంత అప్రజాస్వామికం: మంగ ప్రవీణ్



యదాద్రి భువనగిరి

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా PM మోడీ దిష్టి బొమ్మ దగ్ధంఏఐసిసి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు నిరసనగా,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద వద్ద పీఎం మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది..ఈ సందర్బంగా మంగ ప్రవీణ్ మాట్లాడుతు,జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇంటి ముందు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్,గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ ఇతర,ముఖ్య నేతల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా...అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్ ఘటనపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి..నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.నీట్ పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి.పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీకేజీ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించి, వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేయాలి.దేశ యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. విద్యార్థుల గొంతును అణచివేయడం కాదు, వారి సమస్యలకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ బాధ్యత అనికేంద్రప్రభుత్వానికిగుర్తుచేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలిపే హక్కును హరించే చర్యలు దేశానికి మంచివి కావు.కేంద్ర ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలను వీడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడు మేకల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు బట్ట సందీప్, ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మర్రి రమేష్, పోతున్న సన్నీ, వినయ్, సాయి, మురళి, మసూద్, అసద్, శివ తేజ, కార్తీక్, జలీల్, దుర్గా, అబిద్, వంశీ, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ అరెస్ట్: కాంగ్రెస్ నిరసన



మునగాల, జూలై 22 ( వుదయం)

విద్యార్థుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో శాంతియుతంగా చేపట్టిన నిరసన కార్యక్రమంపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతు తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఖూనీ చేయడమేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాసార్ల కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు చేతబట్టి నిరసన ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కాసార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కును కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకలను అణచివేయడం అత్యంత ప్రమాదకరమైన ధోరణి అని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారిపై బలప్రయోగం చేయడం, వారికి అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని ఆరోపించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థుల సమస్యలపై సమగ్ర చర్చ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల సమస్యలను వినాల్సిన ప్రభుత్వం ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు, పోలీసు దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందని, ఇలాంటి నిరంకుశ వైఖరిని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామేలు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రీను, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, మునగాల ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదారావు, నల్లపాటి శ్రీనివాస్, జానకిరెడ్డి, మండవ శ్రీనివాస్ ఆర్.ఎం.పి ), సర్పంచుల సంఘం అధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, శంకర్, లక్ష్మీనారాయణ, బెజవాడ సీతారాములు, హరిబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా, శెట్టి గిరి పనస శంకర్ లంజపల్లి శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాద వితరణ



అనంతగిరి జులై 22 వుదయం

తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో 2026 సంక్రాంతి పండగ నుండి ప్రారంభం అయిన ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ ఈరోజు ఇరవై ఎనిమిదవ (28) వారం, బాలాజీనగర్ వాస్తవ్యులు స్వర్గీయ బలరాం జ్ఞాపకార్థం వారి సతీమణి సావిత్రిబాయి ,వారి అల్లుడూ, కూతురు మూడు సత్యనారాయణ కల్యాణి బాయి ల సహకారం తో నిర్వహించారు ఈ కార్యక్రమం లో భక్తులు,అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా ఆర్గనైజర్ జగిని ప్రసాద్, గరినే శ్రీనివాసరావు గురుస్వామి, వంగవీటి లోకేష్,ట్రస్ట్ సభ్యులు గరిడేపల్లి ఉపేందర్, కుక్కడపు గోపాలకృష్ణ,అల్లెబోయిన శరత్, పొనుగోటి కనకయ్య, పి, నరసింహారావు ,మొగరపు భాస్కర్, తదితర స్వాములు పాల్గొని అయ్యప్పస్వామి ని దర్శించి అన్నప్రసాదం స్వీకరించినారు.

# చర్ల మండల రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం: సీపీఎం




**- రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరిక**

చర్ల, జూలై 22:(వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీపీఎం చర్ల మండల కమిటీ ఆరోపించింది. సత్యనారాయణపురంలో మంగళవారం సుమారు 1,200 మంది రైతులతో సమావేశం నిర్వహించి, తక్షణమే సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు రైతుల సమస్యలను విని, నీరు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు . అయితే వర్షపాతం వల్ల వచ్చే నీటినే అందించే విధంగా చేసిన వ్యాఖ్యలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని సీపీఎం తెలిపింది.వ్యవసాయానికి శాశ్వత పరిష్కారం చూపకుండా వర్షాలపై మాత్రమే ఆధారపడటం సరైన విధానం కాదని రైతులు ఆరోపిస్తున్నారు . ప్రభుత్వం తక్షణమే సాగునీటి నిల్వకు చర్యలు చేపట్టి, రైతులకు నిరంతర సాగునీటి సరఫరా జరిగేలా కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేసింది. తాలిపేరు ప్రాజెక్టు నుంచి వచ్చే కుడి, ఎడమ కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టి, పూడిక తొలగింపు, లీకేజీల నివారణ వంటి పనులను పూర్తి చేయాలని కోరారు . నీరు వృథా కాకుండా నిల్వ చేసి, మండలంలోని అన్ని ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు .రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రైతు సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఎం చర్ల మండల కమిటీ హెచ్చరించింది.

# కేటీఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించండి

**మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**

దమ్మపేట 22 (వుదయం ప్రతినిధి )

:ఈ నెల 24వ తేదీన (శుక్రవారం) భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ ) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజల అభిమాన నాయకులు . శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించాలని, అలాగే సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి, ఆర్, ఎస్,పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, మొక్కల నాటకం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా నా య కు రా లు , యు వ నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపైకి రావొద్దు




**-ఎస్పీ నరసింహ ఐపీఎస్**

సూర్యాపేట జులై 22; వుదయం ప్రతినిధి

వ్యవసాయ పనుల నిమిత్తం ఇనుప దమ్ము చక్రాలు అమర్చిన ట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారులపైకి తీసుకురావద్దని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ రైతులను, ట్రాక్టర్ యజమానులను కోరారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ.. పొలం పనుల కోసం ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను ఉపయోగించడం సహజమే అయినప్పటికీ, ఆ పనులు పూర్తి కాగానే వాటిని తొలగించి సాధారణ టైర్లతోనే రోడ్లపైకి రావాలని స్పష్టం చేశారు. ఇనుప చక్రాల రాపిడి వల్ల ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించే తారు రోడ్లు తీవ్రంగా ధ్వంసమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులు పాడైపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు."ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది" అని ఎస్పీ తెలిపారు. కాబట్టి రైతు సోదరులు, ట్రాక్టర్ యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహ ఐపీఎస్ హెచ్చరించారు.

# న్యూఢిల్లీలో సమగ్ర రక్షణ, విమానయాన, విమానాశ్రయ మౌలిక సదుపాయాల ఆతిథ్యం

హైదరాబాద్, జూలై 22: సెప్టెంబర్ 10-12 తేదీలలో న్యూఢిల్లీలోని యశోభూమి - ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్, ఎక్స్‌పో సెంటర్ లో నిర్వహించనున్న AEDEX + AIRPORT 2026 ప్రదర్శనలు, రక్షణ, ఏరోస్పేస్, విమానయాన, విమానాశ్రయ మౌలిక సదుపాయాల రంగాలకు ప్రపంచ స్థాయి సమావేశ వేదికగా భారత్‌ను నిలబెట్టనున్నాయి.ఈ మూడు రోజుల అంతర్జాతీయ ప్రదర్శనలు సదస్సులు విధాన రూపకర్తలు, ప్రపంచ సాంకేతిక సంస్థలు, రక్షణ తయారీ సంస్థలు, విమానాశ్రయ అభివృద్ధి సంస్థలు, పెట్టుబడిదారులు పరిశ్రమ నాయకులను ఒకే వేదికపైకి తీసుకురానున్నాయి. భారత్ ఏరోస్పేస్, రక్షణ తయారీ విమానయాన రంగాల్లో ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న నేపథ్యంలో, సెప్టెంబర్ 10 2026 న ప్రారంభమయ్యే AEDEX + AIRPORT లో ప్రముఖ రక్షణ సంస్థలు, ఏరోస్పేస్ తయారీదారులు, సాంకేతిక ఆవిష్కర్తలు, విధాన రూపకర్తలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ పరిశ్రమ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాలకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, వాణిజ్య & పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ఏం ఎస్ ఏం ఈ మంత్రిత్వ శాఖ, డి ఆర్ డి ఓ (రక్షణ మంత్రిత్వ శాఖ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ అలాగే మాక్ ఇన్ ఇండియా స్టార్ట్ అప్ ఇండియా కార్యక్రమాల మద్దతు లభిస్తోంది. అదనంగా ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , ఎయిర్ కార్గో ఫోరమ్ ఇండియా వంటి ప్రముఖ పరిశ్రమ సంస్థలు కూడా మద్దతు అందిస్తున్నాయి. మాక్ ఇన్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ వంటి కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల ప్రభావంతో భారత ఏరోస్పేస్ రక్షణ రంగం అపూర్వమైన మార్పును చవిచూస్తోంది. స్వదేశీ తయారీ, సాంకేతిక ఆవిష్కరణలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ఎగుమతుల పోటీతత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టింది. విధాన సంస్కరణలు, పెరిగిన మూలధన వ్యయం, అంతర్జాతీయ భాగస్వామ్యాల పెరుగుదలతో 2030 నాటికి భారత ఏరోస్పేస్ రక్షణ మార్కెట్ విలువ 70 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుతుందని అంచనా. దీంతో దేశీయ, అంతర్జాతీయ సంస్థలకు విశేష అవకాశాలు లభించనున్నాయి. ఇటీవల అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్యక్రమానికి ఆమోదం లభించడం భారత రక్షణ స్వావలంబనలో మరో కీలక మైలురాయిగా నిలిచింది. ఐదో తరం యుద్ధ విమాన ప్రాజెక్టు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య సహకారాన్ని పెంచడంతో పాటు స్వదేశీ పరిశోధన, ఆధునిక తయారీ, సాంకేతిక అభివృద్ధికి ఊతమివ్వనుంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. భారత విమానాశ్రయ రంగం ప్రస్తుతం వేగవంతమైన మౌలిక సదుపాయాల విస్తరణను చూస్తోంది. ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా భారత్ ఎదుగుతోంది. 2014 నుంచి దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విమానాశ్రయాల సంఖ్య రెండింతలకు పైగా పెరిగింది. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం భారీ పెట్టుబడులు పెట్టుతోంది.ఈ ప్రదర్శనల్లో సైనిక విమానయానం, రక్షణ ఎలక్ట్రానిక్స్, అవియానిక్స్, క్షిపణి వ్యవస్థలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు , కౌంటర్UAS సాంకేతికతలు, స్వయంచాలక వేదికలు, ఏరోస్పేస్ భాగాలు, ఏరో స్ట్రక్చర్లు, ప్రెసిషన్ ఇంజినీరింగ్, అడిటివ్ మాన్యుఫాక్చరింగ్, అధునాతన పదార్థాలు, కాంపోజిట్లు, సైబర్ భద్రత, కృత్రిమ మేధస్సు , రోబోటిక్స్, డిజిటల్ పరిష్కారాలు, సిమ్యులేషన్ టెక్నాలజీలు, నావిగేషన్ వ్యవస్థలు, లాజిస్టిక్స్, నాణ్యత పరీక్షలు, విమానాశ్రయ సాంకేతికతలు, విమాన అంతర్గత రూపకల్పన, నిర్వహణమరమ్మత్తు ఓవర్‌హాల్ వంటి అత్యాధునిక సాంకేతికతలను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, ఏరోస్పేస్ ఓ ఏ ఎం లు, ప్రైవేట్ రక్షణ తయారీదారులు, రక్షణ కాంట్రాక్టర్లు, సిస్టమ్ ఇంటిగ్రేటర్లు, ఎం స్ ఎం ఈ లు, స్టార్టప్‌లు, ఇంజినీరింగ్ సంస్థలు, పరిశోధనా ప్రయోగశాలలు, విద్యాసంస్థలు, టెక్నాలజీ డెవలపర్లు, ఎగుమతి ప్రోత్సాహక సంస్థలు, ఆర్థిక సంస్థలు పలు దేశాల పావిలియన్లు పాల్గొననున్నాయి.రక్షణ మంత్రిత్వ శాఖల అధికారులు, సాయుధ దళాల ప్రతినిధులు, హోంల్యాండ్ సెక్యూరిటీ సంస్థలు, రక్షణ కొనుగోలు సంస్థలు, అంతర్జాతీయ ప్రతినిధి బృందాలు, రక్షణ అటాచీలు, ట్రేడ్ మిషన్లు, సరఫరా గొలుసు నిపుణులు, అంతరిక్ష జియోస్పేషియల్ సంస్థలు, నౌకాదళ భద్రతా సంస్థలు, ఎం ర్ ఓ సేవల సంస్థలు, కన్సల్టెంట్లు, పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు కూడా హాజరుకానున్నారు. ప్రదర్శనలతో పాటు రక్షణ ఆధునీకరణ, స్వదేశీ తయారీ, విమానాశ్రయ ఆధునీకరణ, కొత్త సాంకేతికతలు, ప్రపంచ సరఫరా గొలుసులు, ఎగుమతులు, ఆవిష్కరణలు అంతర్జాతీయ సహకారంపై ఉన్నతస్థాయి సదస్సులు, నిపుణుల చర్చలు నిర్వహించబడతాయి. ప్రత్యేక బైర్ సెల్లర్ మీట్స్, బి 2 బి నెట్‌వర్కింగ్ సమావేశాలు, అంతర్జాతీయ పావిలియన్లు, స్టార్ట్ అప్ & ఇన్నోవేషన్ పెవిలియన్ ద్వారా వ్యాపార భాగస్వామ్యాలు, సాంకేతిక బదిలీలు, పెట్టుబడి అవకాశాలు కల్పించబడతాయి.ఈ కార్యక్రమం ద్వారా ప్రదర్శనకారులు ప్రభుత్వ నిర్ణయాధికారులు, రక్షణ కొనుగోలు సంస్థలు, సాయుధ దళాలు, అంతర్జాతీయ కొనుగోలుదారులు పరిశ్రమ నాయకుల మధ్య తమ బ్రాండ్‌ను మరింత విస్తరించుకునే అవకాశం పొందుతారు. గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అభయ్ ఎ. పాషిల్కర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఎం స్ ఎం ఈ లు, స్టార్టప్‌లు ఇప్పటికే స్థిరపడిన సంస్థలకు పరస్పర అనుసంధానం, నూతన పరిజ్ఞానం, వ్యాపార విస్తరణకు అపూర్వ అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు.

# బయోబ్యూటనాల్ ఇంధన ఆవిష్కరణలకు రూ. 12.5 కోట్ల 'గ్రాండ్ ఛాలెంజ్'

**- హెచ్‌పీసీఎల్ సహా ఏడు ఇంధన సంస్థల మద్దతు**




హైదరాబాద్, జూలై 22, 2026: పెట్రోల్‌కు ప్రత్యామ్నాయంగా 'బయోబ్యూటనాల్' ఇంధన ఉత్పత్తిని పెంచేందుకు ఎంసీ□ ఫౌండేషన్ రూ. 12.5 కోట్ల నిధులతో 'గ్రాండ్ బ్యూటనాల్ ఛాలెంజ్'ను ప్రారంభించింది. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ, హెచ్‌పీసీఎల్ తో సహా ఏడు ఇంధన సంస్థలు మద్దతు ఇస్తున్నాయి. ఈ ఆవిష్కరణ వేదిక ఎంసీ□ ఫౌండేషన్ జూలై 17వ తేదీన బెంగళూరులో ప్రారంభించింది. దీనికి భారతదేశంలో అతిపెద్ద ఇంధన దిగ్గజాలైన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్జీసీ), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), గెయిల్ (ఇండియా) లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ లిమిటెడ్ అనే ఏడు సంస్థలు మద్దతు ఇస్తున్నాయి. భారతదేశ ఇంధన, పారిశ్రామిక రంగాలలో డీప్‌టెక్ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఈ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా స్వదేశీ సంస్థలకు గ్రాంట్ ఫండింగ్, పైలట్ డిప్లాయ్‌మెంట్, పీఎస్యూల ద్వారా మార్కెట్‌కు చేరుకునే మార్గం లభిస్తాయి. భారతదేశ విస్తృత బయోటెక్ ఆవిష్కరణల వ్యవస్థను ఉపయోగించుకునేలా ఈ ఛాలెంజ్ కోసం ఎంసీ□ ఫౌండేషన్ 'సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ ప్లాట్‌ఫార్మ్స్' (సీక్యాంప్) తో అమలు, మెంటర్‌షిప్ భాగస్వామిగా ఒప్పందం కుదుర్చుకుంది. సందీప్ మహేశ్వరి, డాక్టర్ తస్లీమారీఫ్ సయ్యద్ బెంగళూరులోని సీక్యాంప్ వద్ద 'గ్రాండ్ బ్యూటనాల్ ఛాలెంజ్' ప్రారంభోత్సవ ఒప్పందంపై సంతకం చేశారు. ఈ గ్రాండ్ బ్యూటనాల్ ఛాలెంజ్ రూ.5 కోట్ల వరకు బహుమతి పూల్ రూ.7.5 కోట్ల వరకు గ్రాంట్ పూల్ ఆఫర్ చేస్తోంది. ఇది మూడు ప్రధాన సమస్య పరిష్కార మార్గాలలో అప్లికేషన్లను ఆహ్వానిస్తోంది. ఫర్మెంటేషన్ ఆధారిత ఎన్‌బ్యూటనాల్, ఐసోబ్యూటనాల్ ఉత్పత్తి.ఉత్ప్రేరక ఆధారిత ఉత్పత్తి. ఇది టీఆర్ఎల్ (టెక్నాలజీ రెడీనెస్ లెవెల్) 4-7 వద్ద ఉన్న సాంకేతికతలను లక్ష్యంగా చేసుకుంది. ఇందులో ఆహారేతర ముడి పదార్థాల నుంచి మైక్రోబియల్ ఉత్పత్తి, తక్కువ విద్యుత్ వాడే వేరుచేసే పద్ధతులు, జీవసంబంధ సీటేన్ ఇంప్రూవర్లు, ఫీల్డ్‌డిప్లాయబుల్ క్వాలిటీకంట్రోల్ హార్డ్‌వేర్ వంటివి ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ఎంఓపీఎన్జీ నాయకత్వం వహిస్తుండగా, సెంటర్ ఫర్ హై టెక్నాలజీ సాంకేతిక భాగస్వామిగా, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ, బయోటెక్నాలజీ శాఖలు జ్ఞాన భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి. దరఖాస్తులు 15 ఆగస్టు 2026 నాటికి ముగుస్తాయి. ఈ సందర్భంగా ఎంసీ□ ఫౌండేషన్ డైరెక్టర్ & సీఈఓ, హెచ్‌పీసీఎల్ కార్పొరేట్ స్ట్రాటజీ & బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్ మహేశ్వరి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ స్థాయి పరిశోధనా మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ శాస్త్రీయ ప్రతిభ, ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన పరిశ్రమలలో ఒకటిగా ఉందన్నారు. ఈ రంగాలను స్టార్టప్‌లు, పారిశ్రామికవేత్తలతో అనుసంధానించే సమగ్రమైన వేదిక కొరతగా ఉండేదన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఆర్&డీ ప్రయోగశాలలు, ఆవిష్కర్తలను ఒకే చోటికి చేర్చడం ద్వారా ఆ లోటును భర్తీ చేయడానికి ఎంసీ స్క్వేర్ ప్లస్ (ఎంసీ□+) స్థాపించబడిందన్నారు. స్వదేశీ సాంకేతికతలను వేగవంతం చేయడం, ఇంధన భద్రతను పెంపొందించడం, మరింత స్వచ్ఛమైన, బలమైన ఇంధన భవిష్యత్తు వైపు భారతదేశం సాగించే ప్రయాణానికి మద్దతు ఇచ్చేలా ఒక దేశవ్యాప్త భాగస్వామ్య వ్యవస్థను రూపొందించడమే మా లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సీక్యాంప్ డైరెక్టర్, సీఈఓ డాక్టర్ తస్లీమారీఫ్ సయ్యద్ మాట్లాడుతూ జీవ ఇంధనాలను బయోటెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ ఇంధన భద్రతల కలయికలో ఏర్పడిన ఒక గొప్ప అవకాశం అన్నారు. ఈ రంగంలో తదుపరి తరం ఫర్మెంటేషన్ సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుకర్ ఓంకారనాథ్ గార్గ్ జీవ ఇంధనాల పరిణామ క్రమం, ఈ రంగం ఎదుర్కొంటున్న సాంకేతిక, వాణిజ్యీకరణ సవాళ్లు, భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడారు. జీవ ఇంధన ఉత్పత్తి సాంకేతికతలలో తనకున్న అనుభవాన్ని పంచుకున్నారు. భారతదేశ ఇంధన భద్రతకు, నెట్ జీరో లక్ష్యాల సాధనకు జీవ ఇంధనాల వ్యూహాత్మక ప్రాముఖ్యత గురించి మాట్లాడారు

# నీట్ పరీక్ష పై విద్యార్థులకు కౌన్సిలింగ్




**మహమ్మద్ షరీఫ, డాక్టర్ ఏ ఏ ఖాన్**

**నల్లగొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి జులై 22**

నల్గొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ , నేషనల్ ఎయిర్ కూలర్స్, వాటర్ ప్లాంట్ అధినేత మహమ్మద్ షరీఫ, డాక్టర్ ఏ ఏ ఖాన్ ల ఆధ్వర్యంల లో నీట్ పరీక్ష పై విద్యార్థులకు ఆదివారం నగరంలో ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్ కు సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శశికళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ విద్యార్థులకు నీట్ పరీక్ష పై అవగాహన కౌన్సిలింగ్,సెమినార్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి దేశంలోని ప్రముఖ వైద్య కౌన్సెలింగ్ నిపుణుడు అబ్దుల్ రబ్ అరిఫ్ అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆల్ ఇండియా మెరిట్ లిస్ట్ విడుదల నుంచి కళాశాలలో ప్రవేశం పొందే వరకు ఎంబీబీఎస్, బీడీఎస్ ఆయుష్, కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన పూర్తి ప్రక్రియను ఆయన దశలవారీగా వివరించారు. సెమినార్ అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల సందేహాల నివృత్తికి ప్రత్యేక ప్రశ్నోత్తరాల సెషన్ ఏర్పాటు చేయడం వలన వారి సందేహాలను అడిగి అవగాహన పొందారు. డాక్టర్ ఏ ఏ ఖాన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ ఎమ్మార్వో ఆఫీస్‌లో ఆన్‌లైన్ రికార్డులు మాయం...!



**చండూరు,**
**జులై 22 (వుదయం):**

నల్గొండ జిల్లా చండూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా భూములకు సంబంధించిన రికార్డుల భద్రతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2023 సంవత్సరానికి సంబంధించిన కీలకమైన ఆన్‌లైన్ రికార్డులు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. దీనిపై అధికారులను వివరణ కోరగా "సిస్టమ్ ఫార్మాట్ అయింది" అంటూ పొంతన లేని సమాధానాలు చెబుతుండటంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణాల కంటే మిన్నగా భావించే ఆస్తి హక్కుల రికార్డులు కేవలం ఒక సిస్టమ్ ఫార్మాట్ కావడంతోనే కనుమరుగైపోతాయా? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ డిజిటల్ వ్యవస్థల్లో ప్రతి రికార్డుకు సర్వర్ బ్యాకప్ ఉంటుంది, అలాంటిది కీలక సమాచారానికి బ్యాకప్ వ్యవస్థ లేదా? డిజిటల్ రికార్డుల భద్రతను గాలికొదిలేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయంపై చండూర్ తహసీల్దార్‌ను 'వుదయం విలేఖరి ' వివరణ కోరగా... "ఆ రికార్డులతో మాకు సంబంధం లేదు, మా వద్ద లేవు. ఏవైనా ఉంటే మీసేవ కేంద్రంలోనే తీసుకోవాలి" అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇవ్వడం గమనార్హం.ప్రజా రికార్డుల పట్ల అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక పెద్ద కుట్ర ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్తుల భద్రతపై ప్రజల్లో నమ్మకం కలగాలంటే ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలి. విచారణలో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చండూరు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రామవరం డిస్పెన్సరీలో డాక్టర్, సిబ్బంది నియామకానికి వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జూలై 22 (వుదయం ప్రతినిధి)**

రామవరం డిస్పెన్సరీలో డాక్టర్‌తో పాటు అవసరమైన వైద్య సిబ్బందిని తక్షణమే నియమించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కార్పొరేట్ ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడిల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎండి రజాక్ మాట్లాడుతూ, ప్రస్తుతం రామవరం డిస్పెన్సరీలో ఒక్క నర్స్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, వైద్యుడు ,ఇతర సిబ్బంది లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రామవరం ప్రాంతంలో సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో నివసిస్తున్నందున వారికి సాధారణ ఆరోగ్య సమస్యలు వచ్చినా కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. డిస్పెన్సరీలో శాశ్వతంగా వైద్యుడిని, అవసరమైన సిబ్బందిని నియమిస్తే జ్వరం, బీపీ, షుగర్ వంటి సాధారణ వ్యాధులకు స్థానికంగానే చికిత్స అందుతుందని, ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండానే వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిని స్వీకరించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ సమస్యను సానుకూలంగా పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కోతలేని 'పోయం' చికిత్సతో అకాలేషియా బాధితులకు ఊరట




**నల్గొండ మహిళకు విజయవంతమైన చికిత్స మలక్‌పేట్ యశోదా ఆస్పత్రిలో ఆధునిక వైద్య విధానం**

**నల్లగొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి జులై 22**

నల్గొండ పట్టణ కేంద్రంలో శాలిని రెస్టారెంట్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ డాక్టర్స్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో నల్గొండ పట్టణానికి చెందిన 52 సంవత్సరాల మహిళ కు ఆహారం మింగడంలో ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి నోటికి రావడం, ఛాతీలో అసౌకర్యం, కారణం లేకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలు అకాలేషియా కార్డియా అనే అరుదైన అన్నవాహిక వ్యాధికి సంకేతాలని వైద్యులు తెలిపారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే సమర్థంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి బాహ్య కోతలు లేకుండా నోటి ద్వారానే నిర్వహించే పెర్-ఓరల్ ఎండోస్కోపిక్ మయోటమీ పోయం విధానం ద్వారా ఈ వ్యాధికి సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందన్నారు. మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో నల్గొం జిల్లాకు చెందిన 52 ఏళ్ల మహిళకు ఈ చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. కొంతకాలంగా ఆమె ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి నోటికి రావడం వంటి సమస్యలతో బాధపడుతుండగా, వైద్య పరీక్షల్లో టైప్-2 అకాలేషియా కార్డియా ఉన్నట్లు నిర్ధారణ అయింది. అనంతరం జీర్ణాశయ వ్యాధుల నిపుణులు పోయం విధానంలో చికిత్స అందించగా ఆమె ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడినట్లు తెలిపారు.అకాలేషియా కార్డియా అంటే...అన్నవాహిక దిగువ భాగంలోని కండరాలు సరిగా సడలకపోవడం వల్ల ఆహారం, ద్రవాలు కడుపులోకి సులభంగా చేరకపోవడాన్ని అకాలేషియా కార్డియా అంటారు. దీనివల్ల ఆహారం మింగడంలో ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి రావడం, ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యం, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని సమర్థంగా అదుపులో ఉంచవచ్చని వైద్యులు తెలిపారు.'పోయం' చికిత్స ప్రత్యేకత'పోయం' అనేది ఎలాంటి బాహ్య కోతలు లేకుండా నోటి ద్వారానే నిర్వహించే ఆధునిక ఎండోస్కోపీ చికిత్స. ప్రత్యేక పరికరాల సహాయంతో ఆహారం వెళ్లకుండా అడ్డుపడుతున్న అన్నవాహిక కండరాలను లోపలి నుంచి విడదీసి, ఆహారం మళ్లీ సాధారణంగా కడుపులోకి వెళ్లేలా చేస్తారు. ఈ విధానంలో నొప్పి తక్కువగా ఉండటంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. శరీరంపై మచ్చలు ఉండవు. ఆస్పత్రిలో తక్కువ రోజులు మాత్రమే ఉండాల్సి వస్తుందని వైద్యులు తెలిపారు.ఈ లక్షణాలు ఉంటే అప్రమత్తం కావాలిఆహారం లేదా ద్రవాలు మింగడంలో ఇబ్బందితిన్న ఆహారం తిరిగి నోటికి రావడంఆహారం మింగిన తర్వాత ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యంకారణం లేకుండా బరువు తగ్గడంతరచూ ఆహారం గొంతులో ఇరుక్కుపోవడం లేదా ఉక్కిరిబిక్కిరి కావడంఈ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా జీర్ణాశయ వ్యాధుల నిపుణులను సంప్రదించాలని వైద్యులు సూచించారు.వైద్యుల సూచనఅకాలేషియా కార్డియా చికిత్సలో పోయం విధానం ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన చికిత్సగా గుర్తింపు పొందిందని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి జీర్ణాశయ వ్యాధుల నిపుణులు తెలిపారు. పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకుండానే రోగులకు దీర్ఘకాలిక ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ఆహారం మింగడంలో ఇబ్బంది వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు. డా.కిషన్ నున్నత్స, యం బి బి ఎస్ , ఎండీ (జనరల్ మెడిసిన్),డి ఎం (గ్యాస్ట్రోఎంటరాలజీ),

# యువత దేశ సేవకు అంకితం కావాలి




**నల్గొండ జిల్లా**
**వుదయం వార్త ప్రతినిధి జూలై 22**

నల్గొండ పట్టణ కేంద్రంలో యువత దేశ సేవకు పునరంకితం కావాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. బుధవారం స్థానిక ఎం ఎన్ ఆర్ కన్వెషన్ లో జరిగిన నాగార్జున ప్రభుత్వ కళాశాల మొదటి స్నాతకోత్సవం, వ్యవస్థాపక దినోత్సవం, బంగారు పతకాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కేవలం రాజకీయ నాయకులు చేసేదే దేశ సేవ కాదని ఎవరి బాధ్యత వారు నెరవేరిస్తే అదే దేశ సేవ అని అన్నారు. విద్యార్థులు నిరంతరం నేర్చుకునే వైఖరి కల్గి ఉండాలని అన్నారు. డిగ్రీతోనే చదువు ఆపకుండా పోస్ట్‌గ్రాడ్యుయేషన్ ఇంకా పై చదువులు చదవాలని సూచించారు. ప్రతి విద్యార్థి స్కిల్ కల్గి ఉండాలని అన్నారు. విద్యార్థులను స్కిల్ రిసోర్స్ పర్సన్లుగా తయారుచేయడానికే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని స్థాపించిందని అన్నారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించినా ఆ ఘనత తల్లిదండ్రులకే దక్కుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ బంగారు పతకాలు పొందిన విద్యార్థులను అభినందించారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల చరిత్రలో మొదటిసారి కన్వకేషన్ జరపడం గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యార్థులు మంచి కెరీర్ ను ఎంచుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. కళాశాల భూగర్భశాస్త్రం విభాగ పూర్వ విద్యార్థి మందాడి నర్సిరెడ్డి జియాలాజీలో బంగారు పతకం కోసం రెండు లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం విద్యార్థులకు బంగారు పతకాలు, కన్వకేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ జి ఉపేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పరంగి రవి కుమార్, డా. అంతటి శ్రీనివాసులు, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస రాజు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ డా. రాజారాం, ఎం ఎన్ ఆర్ కన్వెన్షన్ యజమాని మందడి నర్సిరెడ్డి, రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రహత్ ఖానం, తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, జంతుశాస్త్ర విభాగ అధ్యక్షులు డా. జ్యోత్స్న, స్టాటిస్టికల్ విభాగ అధ్యక్షులు డా. బొజ్జ అనిల్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సుధాకర్, అధ్యాపకులు డా. అనిల్ అబ్రహం, మల్లేశం, కోటయ్య, వాసుదేవ్, వేణు, బంగారు పతకాల దాతలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఎల్‌నినోను తట్టుకుందాం: పంటల మార్పిడి




**- గట్టుమల్ల గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**జూలై 22 (వుదయం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతుల అవగాహన సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను నివారించుకోవాలని ఆయన సూచించారు.మండల వ్యసాయ అధికారి దీపక్‌తో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో బాబురావు మాట్లాడుతూ, బోరు నీటిపై ఆధారపడి వరి సాగు చేయడం వల్ల నీటి కొరత ఏర్పడి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల రైతులు ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు (అపరాలు), కూరగాయలు, మొక్కజొన్న, జొన్న వంటి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ సూచించారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, అలాగే పప్పుధాన్యాలు, మొక్కజొన్న, జొన్న వంటి పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులకు లాభదాయకంగా ఉంటాయని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా భూసారాన్ని పరిరక్షించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సూచనలు, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని బాబురావు తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపక్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.